# 30వ పుష్పము

30. ఓం శ్రీ సాయి - శంకరాయ నమః

1) నామ పారాయణ ప్రియుడు

"శం కరోతి ఇతి శంకరః" - శం = శుభమును; కరోతి చేయువాడు; శుభములను, సౌఖ్యములను, ఆనందమును, ఐశ్వర్యములను ఇచ్చువాడు శంకరుడు.

1949 సం॥లో తన 14 సం॥ల వయస్సున "నా భక్తులు నన్ను పిలుచుచున్నారు. నేను వెళ్ళుతున్నాను. మీ సత్యాన్నికాదు, సాయిబాబాను.... నా భక్తులకు అన్న వస్త్రముల కొరతయుండదు. కష్టములను దరిజేరనివ్వను" అన్నారు స్వామి.

"హృత్పుండరీకం, విరజం విశుద్ధం విచింత్య మధ్యే విశదం విశోకం।
అచింత్య మవ్యక్త మనంతరూపం । శివం ప్రశాంత మమృతం ।
బ్రహ్మయోనిం ॥ తాదాది మధ్యాంత విహీనమేకం - విభుం చిదానంద
మరూప మద్భుతమ్ । ఉమా సహాయం ॥ పరమేశ్వరం ప్రభుం
త్రిలోచనం, నీలకంఠం ప్రశాన్తం ధ్యాత్వా మునిర్గచ్ఛతి భూతయోనిమ్ ॥ (కై.ఉ.5,6)

శివుడనగా శంకరుడే కదా! ఉమా సహాయంచేతనే శివశక్తి స్వరూపుడైనాడు. అటువంటి స్వామిని ధ్యానిస్తే, భూత యోనిని దాటించి, మోక్షదర్శన మిస్తాడు. సంభాషణ, స్పర్శల వలన సకల పాపాలు పోతాయి. అటువంటి శుభంకరుడు, శివశక్తి స్వరూపుడు, ప్రభువు, ప్రశాంతుడు అయిన సాయి పరమేశ్వరునికి నమస్కారము.

2) వాణీస్వరూపుడు - లోభి

ప॥ సౌఖ్య మనుభవించజాలని లోభికి । ఎంత కలిమియున్న ఏమి ఫలము
నీరుగతుకుక్క ఏరెంత పారినా । ప్రీతి చెందబోడు పిసినిగొట్టు ।

దివ్య ప్రకటన (Contd.) : రాత్రి పగలు ప్రతిక్షణం కూడా భగవంతుని నామస్మరణ చెయ్యండి. ఈ నామ రూపములతో వున్న భగవంతుడే (స్వామినే) స్మరణ చెయ్యమని చెప్పను. నేను క్రొ త్త మార్గాన్ని సూచించటానికి రాలేదు. ఈ సాయినామ రూపములు ఇదివరకు చెప్పబడిన అన్ని నామ రూపములేయని తెలుసుకోండి. ఇది గుర్తుపెట్టుకోటానికి, పూజించటానికి తగినది. అందుచేత రామ, కృష్ణ, ఈశ్వర, సాయి - ఈ నామములతో ఏమి చేయుదము? చేయవద్దని మీకు చెప్పకున్నాను. ఎందుకంటే ఆ రూపములు, నామములు నావే. మీరు నా సమత్వాన్ని (అందరిని సమ ప్రేమతో చూడడం) అమలులో పెట్టలేకపోతే, నన్ను పూజించటం వలన ఉపయోగ మేముంటుంది? నా సహనము, నా ప్రేమ, నా శాంతి, నా ఆనందము అలవరచుకోలేకపోతే నన్ను గురించి ధ్యానిస్తే ఏమి ప్రయోజనము? మీలో కొందరు నా సందేశమేమని అడుగుతారు. మంచిది. నా జీవితమే నా సందేశము. మీకు ఏ మాత్రము నిస్స్వార్థము, ధైర్యము, నమ్మకము వున్నా అది నా సందేశానికి నిదర్శనమౌతుంది. మీరు బాధలో వున్న వారికి సేవచేస్తే అదే నిదర్శనం నా సందేశము పాటిస్తున్నారని.

3) సకలతత్త్వ బోధకుడు - శరణాగతితత్త్వం

నేను, నాది, నావారు అనే భావం వున్నంతవరకు, శరణాగతి భావం కలుగదు. అది భూతాకాశ ప్రవృత్తి, భూతాకాశమును జయించాలి, చిత్తాకాశమును సాధించాలి. చిదాకాశంలో ప్రవేశించాలి. తరువాత అన్నీ తానే చూసుకుంటాడు. రైల్వేస్టేషన్ చేరంతవరకు రిక్షాయో, టాక్సియో, జట్కాయో, కూలీయో, తీసుకోవాలి. లేదా మన లగేజీని మనమే మోసుకుపోవాలి. రైలులో కూర్చున్న తరువాత బరువు దించిన తరువాత నిశ్చింతగా, హాయిగా

కూర్చోవాలి. నిన్ను, నీ లగేజిని రైలే మోస్తుంది. శరణాగతి రైలులో కూర్చోవటం వంటిది. అంతా నీవే, అంతా నీవని, సర్వమును సమర్పించి, చెప్పినదానిని నిర్వహించడమే. శరణాగతి లక్షణం. సర్వ భారములు దించుకొని, శరణాగతుడైతే, నీ సామాను నేనే మోసుకుపోయి, గమ్యం చేరుస్తాను. కాని ఇక్కడ కూడా అహంభావంతో లగేజీ నీ తలపై పెట్టుకొని బాధపడవద్దు. "ఆత్మాధీనం సుఖం సర్వం, పర వశం దుఃఖం, ఆత్మవశం సుఖం" అని వేదాంతం బోధించింది. మనం శరణాగతికి వచ్చేంతవరకు. మనకు దైవత్వంతో పూర్ణ సన్నిహితత్వంగాని, పూర్ణ అధికారం గాని యుండదు. నా మనసు లగ్నం కాలేదంటారు. లగ్నం అంటే ఏకం అవటం, మానవుడు ఆర్తినుండి అర్థార్థి, అర్థార్థి నుండి జిజ్ఞాసియై, జ్ఞానతత్వంతో భగవంతుని సన్నిహితాన్ని పెంచుకోవాలి. అప్పడే మాయను వవం చేసుకొని, నిశ్చలంగా, నిర్మలంగా ఆనందాన్ని అనుభవించగలము.

4) జ్ఞాన స్వరూపుడు

భగవద్గీత శ్లో॥ సర్వధర్మ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహంత్వా సర్వపాపేభ్యో । మోక్ష ఇష్యామి మాశుచః ॥ (8-66)

తా॥ సమస్త ధర్మములను విడిచిపెట్టి, నన్నొక్కనిని మాత్రము శరణు పొందుము. నేను నీ సమస్త పాపముల నుండి విముక్తి చేస్తాను. మోక్షము యిస్తాను, దుఃఖింపకుము (సందేహ పడకుము). సర్వ ధర్మములు అనగా బుద్ధ్యాది ఇంద్రియములు, వాటి వ్యాపారములును విడచి తురీయావస్థలో నిలుపుము. అచ్చట దుఃఖ కారణములు లేవు. శోకింపకుము అని అంతరార్థము. భగవద్గీత కంతకు ఈ శ్లోకము శక్తి, కీలకము అని రెండు మహిమ లున్నాయి. వైష్ణవులు దీనిని నిత్యము పఠింతురు. ఇది పరమ ప్రమాణము (శ్రీ శంకరులు) - "నీవు సర్వ కర్మలు నాకు అర్పణము చేసి, అన్యదేవతాపూజ మాని, నన్ను ఒక్కనిచే శరణు పొందుము. నిన్ను ఎల్లప్పడును పాపముల నుండి విముక్తి చేసెదను. నీవు శోకింపకుము." అనగా, సర్వకర్మలను విడచిపెట్టి, జ్ఞాననిష్ఠాభ్యాసము చేత, చంపువాడును, చంపబడువాడును, లేనేలేరను, నిశ్చయ జ్ఞానము కలిగి, ప్రారబ్ధముచేత, యుద్ధము చేయుట వలన, పాపము సంభవించునేమో యని దుఃఖింపకుమని, కృష్ణుడు, అర్జునునికి బోధ, మోక్షమును తెలుపు ధర్మమే, ధర్మము (భారతము), బాహ్యేంద్రియములను, అంతర ఇంద్రియములను నిగ్రహించి, సర్వపూర్ణయిక వస్తువగు సాయి పరమేశ్వరుని యందు లీనమైన మనస్సు గలిగి యుండుటయే పరమధర్మము. తదితర ధర్మములతోను, శుభాశుభములతోను పనిలేదు.

5) ప్రేమ స్వరూపుడు - ప్రేమ

"అందరిని ప్రేమించండి. అందరిని గౌరవించండి. శక్తివంచన లేకుండా ఇతరులకు ఉపకారము చేయుటకు ప్రయత్నించండి. వీలైనంతవరకు మృదువుగా, మధురంగా మెలగండి, అప్పడు మీరున్న ప్రదేశమే వారణాసి కాగలదు. మీ పలుకులు పవిత్రమైన బ్రహ్మ వాక్కులు కాగలవు. ఈ సాధన ద్వారా, మీకు బ్రహ్మ సాక్షాత్కారము కాగలదు". ఒకసారి, అమెరికాలో పేరు పొందిన శాస్త్రజ్ఞుడు శ్రీ తాతాచారి భార్య మాధురి స్వామితో మాట్లాడుతూ ఉంటే, స్వామి అన్నారు. "మాధురీ, నీవు ప్రొద్దుటూరు దగ్గర, ఒక గ్రామంలో పుట్టావు. తమిళంలో ఎందుకు మాట్లాడుతావు"? మాధురికి ఆశ్చర్యమేసింది. భీమవరంలో, కంటి వైద్య నిపుణుడు, డా॥ రంగారావు నిస్వార్థ వైద్యుడు. స్వామి ఆజ్ఞ చొప్పన, సోమన్నకు, ఆమె భర్తకు కంటి ఆపరేషన్ చేశాడు. "సత్యం, శివం, సుందరం" తెలుగులో వ్రాసిన శ్రీ తాతాచారి గారికి, స్వామి ఆజ్ఞపై, ఆపరేషన్ కంటికి చేశాడు. అట్లే చమన్‌లాలుకు కంటి ఆపరేషన్ చేశాడు. "స్వామి అంతా నేటి భారం" అంటూ వుండేవాడు. సంకల్ప బలముచేత, ఒక బీద బాలుడు వీధి దీపాల వద్ద శ్రద్ధగా చదువుకొని, హైకోర్టు జడ్జిగా నియమింపబడ్డాడు. అతడే శ్రీ ముత్తుస్వామి అయ్యరు. సంకల్ప బలముంటే చేయలేనిది లేదు.

6) సర్వజన ప్రియుడు

(స్వామి అభయము - శ్రీ పి.యస్.వి. సుబ్రహ్మణ్యం)

త్రేతాయుగధారియగు శ్రీరామచంద్రుడు, మూర్తీభవించిన ధర్మ స్వరూపుడైతే, కలియుగ ధారి యగు స్వామి, మూర్తీభవించిన సత్య, ధర్మ, ప్రేమ, శాంతి స్వరూపుడు. స్వామియే తమ దివ్యోపన్యాసంలో, ఒక పర్యాయము యీవిధముగా ప్రకటించారు". సత్యమే నా ప్రచారం, ధర్మమే నా ఆచారం, శాంతియే నా స్వభావము, ప్రేమయే నా స్వరూపం". ఇందులో ఏ ఒక్కదానిని, జీవిత పర్యంతం నాయందు పూర్ణ విశ్వాసముంచి, నిశ్చయింతురో, ఆ క్షణము నుండి మీరు నావారలు, నేను మీవాడనని పేర్కొనుటేగాని, మీరు ఏ సమయమున, ఏ చోట నుండిననూ, ఎట్టి కష్ట పరిస్థితులలోనున్నను పిలవకయే రక్షించెదను". ఈ విధముగా స్వామి వాగ్దానం చేసిరి. అడవిలో నున్నను, ఆకాశములో నున్నను, పట్టణమున నున్న, పల్లెనున్న గట్టుమీద నున్న నట్టేట నున్ననూ, మరువడు నీ సాయి మదిలోన నెపుడు, మానవజన్మ సాఫల్యమునకై వలయు శక్తి, యుక్తి, భక్తి ముక్తులను, నేనిచ్చెదని స్వామి చెప్పారు.

7) భజన ప్రియుడు - ప్రార్థన

ఈశ్వరునిలో కలిగిన మొట్టమొదటి కదలిక వలన పుట్టిన శబ్దమే ప్రణవము. అదే "ఓమ్" మానవుడు ఆది నుంచి ఒకే ప్రార్థన, "అసతోమా సద్గమయః తమసోమా జ్యోతిర్గమయః మృత్యోర్మా అమృతం గమయ." (బృ.ఉ.) అనేదే జీవిచేసే నిరంతర శాంతి మంత్రము, దీనికి అనేక దేశములలో, అనేక మతములలో, అనేక అర్థములను చెప్పదురు. కాని నిజమైన అర్థము మానవుని ఆవేదన. ఇది, ఓ దేవా! బాహ్య ప్రపంచ సుఖములచే ప్రలోభ పెట్టిన సమయమున శాశ్వత సుఖశాంతుల నొసంగు సత్యమార్గము వైపు నడిపించు. ఇది మొదటి ప్రార్థన. "ఓ ప్రభూ! ప్రాపంచిక విషయములకే, అంధకారముచే ఆవరింపబడినప్పుడు అతి ముఖ్యమైన ఆత్మ తత్త్వమును, అర్థము చేసుకొను జ్ఞాన జ్యోతిని వెలిగించు" ఇది రెండవ ప్రార్థన. "ఓ దేవా! నీ అనుగ్రహముతో, లోక భ్రాంతులను, చీకటి నుండి తప్పించుకొని, నిత్యమైన, సత్యమైన, జ్ఞాన జ్యోతిని వెలిగించుకొని, ఇహమును జయించి, వరమును పొందునట్లు చేయుము" ఇదే మూడవ ప్రార్థన. ఇదే సత్యమైన నిత్యమైన అర్థం.

దివ్య భజన: శరణాగతి సాయి

శరణాగతి । సాయి । పాప విదూరా ॥
సద్గురు ఈశ్వర । కల్పతరూ ॥శ॥

చా॥ దీన బాంధవ । తుమ వర్ధనకే ।
అభయ ప్రదాయక । ఆర్త జనోద్దే ।
అబయ ప్రదాయక । ఆర్త జనోద్దే ॥శ॥

8) వేదాంతవేద్యుడు - మైత్రేయోపనిషత్తు (2వ అధ్యాయం)

ఉ॥మం॥ దేహో దేవాలయః ప్రోక్త । స్లజీవః కేవల శ్శివః ।
త్యజేదజ్ఞాన నిర్మాల్యం । సోహం ధావేన పూజయేత్ ।

దేహము దేవాలయమని చెప్పబడుచున్నది. దానిలో జీవుడు శివుడు. అజ్ఞానమనియెడి నిర్మాల్యము త్రోసి, "అతడు నేను" అను భావనచే పూజ చేయవలయును.

ఉ॥మం॥ అభేద దర్శనం జ్ఞానం । ధ్యానం నిర్విషియం మనః ।
... భావనా మఖిలాంత్యక్త్వా । యచ్ఛిష్టం తన్మయో భవ ॥
దృష్టు దర్శన దృశ్యాని । త్యక్త్వా వాసన యాసపా
దర్శనం ప్రధమా చాస । మాత్మానం కేవలం భజ ॥

తా॥ అభేదముగ చూచుటయే జ్ఞానం. మనస్సు విషయముల విడచియుండుట ధ్యానము ... భావములను (దృశ్యములను) త్రోసి, మిగిలినదేదో, అదిగా (సాయి పరమేశ్వరునిగా, బ్రహ్మముగా) అవుదువుగాక, చూచేవాడు, చూడబడు వస్తువు వీటని వాసనలతో త్రోసివేసి, ప్రకాశించెడి శ్రేష్టమయిన ఆత్మనే భజింపుము.

ఉ॥మం॥ అహమస్మి పరశ్చాస్మి । బ్రహ్మాస్మి భవోస్మ్యహమ్ ।
సర్వలోక గుశ్చాస్మి । సర్వలోకోస్మి సోస్మ్యహమ్ ॥

తా॥ నేనుగయున్నాను. అన్యుడుగ నున్నాను. బ్రహ్మముగ నున్నాను. ఉత్పత్తి కారణముగ నున్నాను. సకల లోకములకు గురువుగ యున్నాను. సకల లోకములుగ నున్నాను. అతనుగ నున్నాను.

ఉ॥మం॥ అహవేస్మి సిద్ధోస్మి శుద్ధోస్మి పరమోస్మ్యహమ్ ।
అహమస్మి పదాసోస్మి । నిత్యోస్మి విమలోస్మ్యహమ్ ॥

తా॥ నేనుగా యున్నాను, సిద్ధుడుగను, శుద్ధుడుగను, ఉత్తముడుగను, ఎల్లప్పడు అతడుగ నున్నాను.

## ఓం తత్సత్